TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN TELANGANA సంపుటి : 1 సంచిక: 11 4-6-2025 బుధవారం పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## హరీశ్ రావుకు సీఎం రేవంత్ బర్త్ డే విషెష్..



హైదరాబాద్,(సందేశం టైమ్స్): బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పుట్టినరోజు ఇవాళ. ఈ సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా నేతలు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా హరీశ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ, రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో హరీశ్ రావుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ప్రజల వద్దకే భూ పరిపాలన..

# తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం..




(సందేశం టైమ్స్): ప్రజల వద్దకే భూ పరిపాలనంటూ రాష్ట్రవ్యాప్తంగా సదస్సులకు శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వం. భూములకు సంబంధించిన అన్ని సమస్యలకు భూభారతిలో సమాధానం దొరుకుతుందంటోంది ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూభారతిని తెచ్చామంటోంది. ఆగస్టు 15నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తామంటోంది. భూముల రిజిస్ట్రేషన్‌లో ఇప్పటివరకూ ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. నేటి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళుతుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులు. ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్ ప్రారంభమయింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని నేతలు..భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. అలాగే ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం వల్ల.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి.గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా మారింది ధరణి పోర్టల్. అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిర్వాహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో...

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు..

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మిగతా 2లో...

## కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం సవాల్..

తెలంగాణ,(సందేశం టైమ్స్): ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు లకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు.

మిగతా 2లో...




## జన్నారం నూతన ఎస్సైగా అనూష నియామకం



జన్నారం, (సందేశం టైమ్స్) : జన్నారం నూతన ఎస్సైగా గొల్లపెల్లి అనూషను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా నియమిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన గుండేటి రాజవర్ధన్ ను సీపీ కార్యాలయానికి వీఆర్ కు అటాచ్ గా ఆకస్మికంగా బదిలీ చేస్తూ ఆదేశించారు.ఇక్కడ పనిచేసిన రాజవర్ధన్ 2024 మార్చ్ 16న బాధ్యతలు స్వీకరించి, జూన్ 2 వరకు పనిచేశారు. ఎస్సై రాజవర్ధన్ ను ఆకస్మికంగా బదిలీ చేశారు. ఆయన ఎస్సైగా ఇక్కడ పనిచేసిన 14 నెలల కాలంలో అటు అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజలతోనూ ప్రజాప్రతినిధులతో మమేకమై మంచిపేరు తెచ్చుకొని, మన్ననలు పొందారు. గంజాయిని సేవించే యువకులకు కౌన్సిలింగ్ ఇస్తూ నిర్మూలించడంలోనూ, వాహన దొంగలను పట్టుకోవడంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ ఆయన మంచి చొరవ చూపారు.

## అత్యాధునిక స్క్రీనింగ్ ఇనిషియేటివ్ మిషన్ ను ప్రారంభించిన ఈటల



అల్వాల్,(సందేశం టైమ్స్): అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ ఆయిల్ సంస్థ వారి (సీఆర్ఎస్ ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ సర్వీసెస్ నిధులు ద్వారా మహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా రేడియేషన్ లేకుండా రొమ్ము క్యాన్సర్, కార్వికల్ క్యాన్సర్ ను తెలుసుకునే అత్యాధునిక స్క్రీనింగ్ ఇనిషియేటివ్ మిషన్ ను, తెలంగాణ దయాగ్నస్టిక్స్ మినీ హబ్ ను మంగళవారం మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమ గౌరి, డిప్యూటీ డాక్టర్ శోభ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీజీఎం బద్రీనాథ్, కైలాష్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, మంకెన శ్రీనివాస్ రెడ్డి, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ , బీఆర్ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది ,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి



మిగతా 2లో...

హైదరాబాద్, (సందేశం టైమ్స్) : అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రజల వద్దకే భూ పరిపాలన..

## తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం..

ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.ఇక ధరణి పోర్టల్?కి భూభారతి పోర్టల్?కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చామన్న పొంగులేటి వచ్చే ఎన్నికల్లో భూభారతి చట్ట తమ ప్రభుత్వానికి రెఫరెండమని స్పష్టం చేశారు.

20 వరకు సదస్సులు..

భూభారతి అమలులో భాగంగా ఈ నెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది ప్రభుత్వం. తహసీల్దార్‌తో కూడిన బృందం గ్రామాల్లోకి వెళ్లి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన మండలాల్లో 55 వేల దరఖాస్తులు వస్తే.. అందులో 60శాతానికి పైగా పరిష్కరించామని చెప్తోంది ప్రభుత్వం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరుస్తోంది. రెండు, మూడు నెలల్ల 6వేల మంది సర్వేయర్లను నియమించి.. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామంటోంది.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు..

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు టౌన్, జూన్ 3(ఆంధ్రప్రభ) : అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతిభవనం ప్రాంగణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గ్రామాల వారీగా అర్హులైన వారికి అందజేశారు.అనంతరం మాట్లాడుతూ%౫% గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో పట్టించుకోలేదన్నారు. మన ప్రభుత్వం పేదవారికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని, పాలకుర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనాయని, వారి గృహ నిర్మాణం చేపట్టినప్పుడు దశల వారీగా డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన పేదవారి పేర్లు ప్రస్తుత జాబితాలో లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి పేదవాళ్లు విచ్చేసి మంజూరు పత్రాలను అందుకున్నారు.

# భారీ వర్షాలు.. సమీక్ష నిర్వహించిన

## సీఎం రేవంత్ రెడ్డి

వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం సవాల్..

రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు.వారం రోజులు టైమ్ ఇస్తున్నా...కేటీఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు.తెలంగాణ టూరిజం ప్రపంచానికి పరిచయం..మంత్రి జూపల్లి కృష్ణారావు సెక్రటేరియట్ మీడియా పాయింట్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం అయ్యాయని, ఇందుకు తోడ్పాటు అందించిన అందరికి మంత్రి కృతజ్ఞతలు చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ టూరిజంను ప్రపంచానికి పరిచయం చేశామని, అంతర్జాతీయ పోటీలను చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం చేయగలదని నిరూపించామన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ఒలంపిక్స్ జరపగలమని నిరూపించామన్నారు. దీనికి ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి... విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

రూ. 31 కోట్లు ఖర్చు..మిస్ వరల్డ్ పోటీలకు రూ. 31 కోట్లు ఖర్చు అయిందని.. స్పాన్సర్ల ద్వారా రూ. 21 కోట్లు వచ్చాయని, మరో రూ. 12 కోట్లు కమిట్‌మెంట్ ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 10 కోట్లు మాత్రమేనని చెప్పారు. విపక్షాల విమర్శలను చూసి నవ్వాలో.. ఏడ్వాలో.. తెలియడం లేదన్నారు. ఒక్కో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌కు 30 తులాలు కాదు కదా.. మూడు గ్రాములు కూడా ఇవ్వలేదని చెప్పారు. హరీష్ రావు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని... ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు అబద్ధం చెప్పలేదని అన్నారు. విపక్షాలు ఏం మాట్లాడుతారో చూద్దామని ఇన్ని రోజులు వేచి చూశామన్నారు. చౌమల్లా ప్యాలెస్‌లో విందు ప్లేట్‌కు 1 లక్ష రూపాయల ఖర్చు అనేది అవాస్తవమన్నారు. ఒక్కో ప్లేట్‌కు 8,200 రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# వేములవాడ రాజన్న ఆలయ కోడెల మృతి ఘటనపై

## ప్రభుత్వం కీలక ఆదేశాలు



హైదరాబాద్: వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీవల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇవాళ(మంగళవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# భూములకు భూధార్ నంబర్

## ఏకైక గుర్తింపు

## మంత్రి పొంగులేటి



ఖమ్మం (సందేశం టైమ్స్): మనుషులకు ఆధార్ నంబర్ లాగ భూములకు భూధార్ నంబర్ ఏకైక గుర్తింపు అని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామన్నారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను ప్రారంభించిందన్నారు. మంగళవారం ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సదస్సుల్లో సాదాబైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో బోనకల్లు, నేలకొండపల్లి వంటి మండలాల్లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించారు. ఎర్రపాలెం సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి భూధార్ వ్యవస్థ రైతులకు భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాందిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని, అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ ద్వారా వీటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు న్యాయం చేయడంతో పాటు, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకొస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టం %-% డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎక్కడైనా ప్రభుత్వ మిగులు భూములు ఉంటే వాటిని ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకునేలా అసైన్ మెంట్ కమిటీలను తిరిగి ప్రవేశపెట్టబోతున్నామని, అలాగే భూభారతి చట్టాన్ని అత్యంత పారదర్శకంగా తీసుకు వచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడే చట్టాన్ని జాగ్రత్తగా ఈ చట్టాన్ని రూపకల్పన చేశామని, ఈ కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో భూమికి రకం కట్టడం వల్ల రైతులకు భూమి ఎంతో ఉందో తెలిసేది, ఏటా రకం కట్టడం వల్ల రికార్డుల్లో భూమి మారితే వెంటనే రైతులకు తెలిసేదన్నారు. కానీ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులకు వివరాలు తెలియకుండా పోయిందన్నారు.

దేశంలో అరుదైన చట్టం భూభారతి

భూభారతి లాంటి చట్టం మన దేశంలో చాలా అరుదుగా వస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ధరణి వల్ల రైతులు ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి అలసిపోయారే తప్ప పరిష్కారం దక్కలేదన్నారు. అధికారుల నుంచి జరిగిన పొరపాట్లను కూడా సరిదిద్దలేకపోయారని విమర్శించారు. ఈ పరిస్థితిపై ఆలోచన చేసిన కాంగ్రెస్ పార్టీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం ధరణిని తొలగించి దాని స్థానంలో భూభారతి-2025 కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టం గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారి ప్రజా ప్రభుత్వం, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేరు ప్రస్తావనకు వస్తుందన్నారు. ఈ ఏడాది నాట్లు ప్రారంభం కాకముందే రైతు భరోసా నగదు రైతు ఖాతాల్లో జయ చేయనున్నట్లు మంత్రి అన్నారు.

# ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

## ఫ్రాడ్‌పై నివేదిక కోరిన కాగ్

గాంధీ భవన్, (సందేశం టైమ్స్): తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్న బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌పై పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూటీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. అంతేకాదు.. ఈ - టెండర్ ప్రక్రియ సైతం చేయ లేదని చెప్పారు.

# కొవిడ్ పరీక్షల సామర్థ్యం పెంచండి

## ప్రతిరోజు వెయ్యి మందికి పరీక్షలు జరిపే స్థాయికి రావాలి
## స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఆదేశాలు



అమరావతి, (సందేశం టైమ్స్): దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్న దృష్ట్యా కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. రోజుకు వెయ్యి మందికి కొవిడ్ పరీక్షలు చేసేస్థాయిలో ఏర్పాట్లు ఉండాలని కోరారు. ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్న వారికి కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే వీటీఎం, ఆర్ఎన్ఏ, ఆర్టీపీసీఆర్ కిట్ల లభ్యతపై కృష్ణబాబు వాకబు చేశారు. పాత జీజీహెచ్‌ల్లో (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్) రోజుకు వంద చొప్పున, కొత్త జీజీహెచ్‌ల్లో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా పీపీఈ కిట్లు, 60 వేలకు పైగా వీటీఎం కిట్లు ఉన్నాయని, ఆస్పత్రుల అవసరాల మేరకు వాటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఎండీ వి. గిరీశ, డీఎంఈ డాక్టర్ నరసింహం, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరులో రెండు కొవిడ్ కేసులు





గుంటూరు, (సందేశం టైమ్స్): గుంటూరు నగరంలో రెండు కొవిడ్–19 పాజిటివ్ కేసులు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే విజయలక్ష్మీ వెల్లడించారు. జిల్లాలో ఇప్పటి వరకు తెనాలి, ఉండవల్లి ప్రాంతాల్లో కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాగా, తాజాగా గుంటూరు నగర పరిధిలో కేసులు వెలుగుచూశాయి. బాధితులను ఆస్పత్రిలో చేర్చుకొని వైద్యచికిత్స అందిస్తున్నారు. కొవిడ్ అనుమానిత లక్షణాలతో వచ్చే వారికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు గుంటూరు ప్రభుత్వాస్పత్రి క్యాజువాలిటీ సమీపంలో ప్రత్యేక ఓపీ ఏర్పాటు చేశారు. రోజుకి కనీసం వంద మందికి పరీక్షలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. కరోనా రోగులకు చికిత్స నిమిత్తం బీ బ్లాక్ వార్డులో 15 పడకలతో ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశారు. ఇక్కడ వెంటిలేటర్లతో పాటు ఆక్సిజన్‌ను కూడా సిద్ధం చేశారు.

# భానుడి సెగలు.. వడగాడ్పులు

## బలహీనంగా రుతుపవనాలు
## వరుసగా రెండో రోజూ జంగమహేశ్వరపురంలో
## 41 డిగ్రీల ఉష్ణోగ్రత





విశాఖపట్నం, అమరావతి, (సందేశం టైమ్స్): : పడమర గాలులతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొన్నిచోట్ల వడగాడ్పులు వీచాయి. రుతుపవనాలు బలహీనంగా ఉండడంతో ఎక్కువ ప్రాంతాల్లో వాతావరణం పొడిగా ఉంది. జంగమహేశ్వరపురంలో వరుసగా రెండో రోజూ 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు, మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల మాత్రం ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా, మంగళవారం అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రతతో ఉక్కపోతగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 39–40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతతో ఉక్కపోతగా ఉంటుందని పేర్కొంది. మన్యం, అల్లూరి, కాకినాడ జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించింది.

# ఆరు ఆస్పత్రులకు సీటీ స్కాన్ మిషన్లు

## రూ.27 కోట్లతో ఏర్పాటుకు మంత్రి సత్యకుమార్ ఆమోదం
## రూ.17 కోట్లతో మూడు ఆస్పత్రులకు క్యాథ్‌ల్యాబ్‌లు



అమరావతి, (సందేశం టైమ్స్): ప్రభుత్వ సర్వజనాస్పత్రుల్లో (జీజీహెచ్) రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా జీజీహెచ్‌ల్లో సీటీ స్కాన్లు, క్యాథ్‌ల్యాబ్‌ల ఏర్పాటుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆమోదం తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు జీజీహెచ్‌ల్లో సీటీ స్కాన్లు ఏర్పాటు చేయనున్నారు. విశాఖలోని ప్రభుత్వ ఛెస్ట్ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్ ఆస్పత్రిలో తొలిసారిగా సీటీస్కాన్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ. 27 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి, నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 18జీజీహెచ్‌ల్లో 21 సీటీస్కాన్ పరికరాలు ద్వారా రోగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. తాజాగా శ్రీకాకుళం, నెల్లూరు, తిరుపతి జీజీహెచ్‌ల్లో గుండె పరీక్షలు చేసే క్యాథ్‌ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటయ్యే ఈ పరికరాల కొనుగోలుకు దాదాపు రూ. 17కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ నిధుల విడుదలకు మంత్రి ఆమోదం తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఒంగోలు, కర్నూలు, కడప, అనంతపురం జీజీహెచ్‌ల్లో క్యాథ్‌ల్యాబ్‌ల ద్వారా యాంజియోగ్రామ్, స్టెంట్ల ఏర్పాటుసేవలందిస్తున్నారు.

# గ్రామీణ మహిళలకు చట్టాలపై అవగాహన



అమరావతి, (సందేశం టైమ్స్): గ్రామీణ మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా అవగాహన పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఓ ప్రకటనలో తెలిపారు. 'బాధితులతో మాట్లాడి అండగా నిలుస్తున్నాం. నిందితులకు శిక్షపడేలా చేస్తున్నాం. మహిళలపై అత్యాచారాలు, ఘోరాలు జరగకుండా అధికారులతో సమీక్షిస్తున్నాం. ఏ ఒక్క ఆడబిడ్డకు అన్యాయం జరిగినా కమిషన్ చూస్తూ ఊరుకోదనే ధైర్యం మహిళలకు కలిగేలా కృషి చేస్తున్నాం. బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. చట్టపరంగా మహిళల రక్షణకు ఉన్న హక్కుల అమలుకు కమిషన్ ఎప్పుడూ ముందుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం నుంచి దర్యాప్తు అధికారులు చర్యలు తీసుకునే వరకు పర్యవేక్షణ లోపం లేకుండా పని చేస్తుంది. ఐపీసీ సెక్షన్లు, పోక్సో చట్టం, పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పీవోఎసహెచ్), గృహ హింస (డీవీ) చట్టం వంటివాటిపై గ్రామాల్లోని యువతకు, కార్మిక మహిళలకు అవగాహన కల్పిస్తాం. స్కూళ్లు, కళాశాలల్లో బాలికలకు చట్టాలు, న్యాయం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించేందుకూ ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మునుపెన్నడూ చూడని విధంగా సమర్థ మహిళా కమిషన్‌ను ప్రజలకు సరికొత్త రీతిలో పరిచయం చేస్తాం. మహిళలకు భరోసా ఇస్తాం. బాధితులకు అండగా నిలుస్తాం. మహిళల హక్కుల రక్షణ, సంక్షేమం కోసం పనిచేసే కమిషన్ రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని శైలజ పేర్కొన్నారు.


# పెళ్లి బృందంపై వైసీపీ శ్రేణుల దాడి

## కోసిగిలోని 3వ వార్డులో పెళ్లి బృందంపై దాడి చేస్తున్న వైసీపీ సానుభూతిపరులు
## కోసిగిలో ఘటన, పలువురికి గాయాలు
## 11 మంది వైసీపీ వర్గీయులపై కేసు నమోదు



కోసిగి,(సందేశం టైమ్స్): వివాహం అనంతరం ఊరేగింపు నిర్వహిస్తున్న పెళ్లి బృందంపై వైసీపీ నాయకులు దాడి చేసిన సంఘటన కర్నూలు జిల్లా కోసిగి మండలం 3వ వార్డులో రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోసిగిలోని మూడో వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు పోతుల తాయన్న కుమారుడి వివాహం అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీకి సంబంధించిన పాటలు పెట్టారంటూ ఆ కాలనీలోని వైసీపీ శ్రేణులు మూకుమ్మడిగా ఆ పెళ్లి బృందంపై దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులు పోతుల నరసమ్మ, పోతుల తాయన్న, పోతుల నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన పెండేకంటి లోకారెడ్డి, రాజశేఖర్, గోవిందు, శ్రీరాములుతో పాటు మరి కొంత మంది తమపై దాడి చేసి గాయపరిచారని, మహిళల మెడల్లోని మంగళసూత్రాలు, బంగారు చైన్లు లాగేసుకున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు.

# పల్లె పాలవెల్లి



## *4,14,395 ఆవులు, గేదెలు*
## *పాడి పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు*

నంద్యాల (సందేశం టైమ్స్): మనిషి తీసుకునే ఆహారంలో పాలు ప్రధానం. ఆహారపరం గానే కాకుండా ఆధ్యాత్మిక విషయాల్లో కూడా పాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. పాల ప్రత్యేకత గురించి ప్రజల్లో చైతన్యం కల్గించ డానికి ప్రతి ఏడాది ప్రపంచ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. మన దేశంలో అత్యధికంగా టీ, కాఫీ తాగనిదే రోజు గడవదు. ప్రపంచ పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. మన జిల్లాలో వ్యవసా యం తర్వాత ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్న రంగాల్లో పాడిపరిశ్రమ ఒకటి. వ్యవసాయ రంగానికి తోడుగా పాడిపరిశ్రమ గ్రామీణ జీవితంలో, ఆర్థిక వ్యవస్థలో ప్రధానం. రైతులు పాల ఉత్పత్తితో స్వయం సమృద్ధి చెందారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రత్యక్షంగా మార్కెట్‌కు పాలు విక్రయించే అవకాశాలు పెరిగాయి. నంద్యాల జిల్లాలో 1.2 లక్షల అవులు, 2.94 లక్షల గేదెలు ఉన్నాయి. అందులో పునరుత్పత్తి సామర్థ్యం కల్గిన ఆవులు 72 వేలు, గేదెలు 1.74 లక్షలు ఉండగా మొత్తం 2.48 లక్షలు గేదెలు, అవులు ఉన్నాయి. అలాగే మిల్క్ యానిమల్స్ 43వేల ఆవులు, 1.04 లక్షల గేదెలు ఉన్నాయి. మొత్తం 4,14,395 ఆవులు, గేదెలు ఉన్నాయి. ప్రతిరోజు సగటున ఇండియన్ స్టాండర్స్ ప్రకారం ప్రతి మనిషి 500 గ్రాముల పాలు తీసుకుంటున్నారు. దీని ప్రకారం మన జిల్లాలో 10 లక్షల లీటర్ల పాలు అవసరం. కానీ మన జిల్లాలో అంతకు మించి 1.53 లక్షల లీటర్ల పాలు అదనంగా ఉత్పత్తి జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టాండర్స్ ప్రకారం ప్రతి మనిషి 800 గ్రాములు తీసుకుంటున్నారని గణాంకాలు చెబుతు న్నాయి. ఈ ప్రకారం జిల్లాకు 16 లక్షల లీటర్ల పాలు అవసరం. అంటే 4.47 లక్షల లీటర్ల లోటు ఉంది. దీంతో పాల ఉత్పత్తిని ప్రభుత్వం మరింత పెంచేందుకు పాడి రైతులకు అండగా ఇటీవలే పలు చర్యలు తీసుకున్నారు.

అధిక పాలు ఇచ్చే జాతులు

ఆవులు – హెచ్ఎఫ్, జెర్సీ, సాహివాల్

గేదెలు – ముర్రా, జఫ్రాబాది, మెహసానా

ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇవీ..

వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమపై చూపిన నిర్లక్ష్యం కారణంగా పాల దిగుబడి తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పశువులకు ప్రధానంగా షెడ్లను నిర్మించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 90శాతం సబ్సిడీతో రైతులను ప్రోత్సహిస్తూ మినీ గోకులాల నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలో రికార్డు స్థాయిలో 854 మంజూరు కాగా 750 షెడ్‌లకు పైగా పూర్తయ్యాయి. జిల్లాలో రూ.12 లక్షల సబ్సిడీతో మూడేళ్ల వరకు వర్తించేలా పశువులకు బీమా సౌకర్యాన్ని కల్పించారు. అలాగే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పశు నీటితొట్టిలు ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పశువులకు పచ్చిగడ్డి ఎల్లప్పుడు లభించే విధంగా 10సెంట్ల నుంచి 50సెంట్ల వరకు పాడిరైతులు పచ్చిగడ్డి సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తూ 90శాతం ప్రభుత్వ వాటాగా నిధులను మంజూరు చేసింది. అలాగే ప్రస్తుతం పశువులకు జిల్లాకు 200 మెట్రిక్ టన్నుల పశు దాణా కూడా రైతులకు పంపిణీ చేస్తున్నారు.



# పడిపోయిన జీడిపప్పు అమ్మకాలు

*ఓ జీడి పరిశ్రమలో పేరుకుపోయిన జీడిపప్పు నిల్వలు*

*పరిశ్రమల్లో పేరుకుపోయిన నిల్వలు*

*ఆశించిన స్థాయిలో జరగని విక్రయాలు*

*నష్టాల్లో జీడి వ్యాపారులు*

*అధిగమించేందుకు ఈ నెల 14 వరకు బంద్*

పలాస, (సందేశం టైమ్స్): జీడిపిక్కల ధరలు పెరగడంతో ఆశించిన స్థాయిలో పప్పు అమ్మకాలు జరగడం లేదు. దీంతో జీడి పరిశ్రమలు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నాయి. పరిశ్రమల్లో పప్పు నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో పరిశ్రమలు బంద్ పాటిస్తే కుదుటపడొచ్చని జీడి వ్యాపారులు భావిస్తున్నారు. ఈ నెల 14వ తేదీ వరకూ పరిశ్రమ లు బంద్ పాటించి ఉన్న నిల్వలు అమ్మకాలు చేపట్టడం ద్వారా నష్టాన్ని భర్తీ చేసేందుకు వ్యాపారులు చర్యలు చేపట్టారు. దీంతో మొత్తం రెండు వారాల పాటు జీడి పరిశ్రమలు బంద్ పాటిస్తున్నామని, వ్యా పారులు, కార్మికులు తమకు సహకారం అందించాల ని జీడిపప్పు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. సాధారణంగా జూలైలో జీడి పప్పు అమ్మకాలు మందకొండిగా జరుగుతుంటాయి. ప్రస్తుతం పలాస మార్కెట్‌లో అన్నీ ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేయడంతో ఉత్పత్తి సామర్థ్యం అమాంతం పెరిగిపోయింది. అందుకు త గిన అమ్మకాలు లేకపోవడం, ముఖ్యంగా నార్త్ఇండి యా ప్రాంతంలో జీడి పప్పుకు గిరాకీ తగ్గడంతో పలాస జీడికి మార్కెట్ లేకుండా పోయింది. దీనికి తోడు జీడి పిక్కల ధరలు కూడా బస్తా రూ.13,500 వరకూ ఉండడంతో దా నికి అనుగుణంగా పప్పు ధరలు పెరగలేదు. దీంతో వ్యాపారులు నష్టాలను చవిచూస్తున్నారు. ఈ నేప?థ్యంలో కార్మికులు, వ్యాపారులతో చ ర్చించిన మీదట రెండు వారాలు బంద్‌కు పి లుపునివ్వడంతో సోమవారం నుంచి జీడి ప రిశ్రమలు మూసివేశారు. నష్టాలు అధిగమించేందుకే..

ఈ వ్యవహారంపై పీసీఎంఏ అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉత్పత్తికి తగిన విధంగా అమ్మకాలు లేకపోవడం వల్ల చిన్న జీడి పరిశ్రమలు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయన్నారు. దీన్ని అధికమించాలంటే బంద్ పాటించి రెండు వారాల పాటు పరిస్థితి చూడడం జరుగుతుందన్నా

# జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం

*విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు*

ఒంగోలు (సందేశం టైమ్స్): జిల్లాలో అన్ని యాజమాన్యాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియేట్ విద్యా మండలికి అనుబంధంగా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం నుంచి పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజనం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి కె.ఆంజనేయులు, ఆర్ఐవో సైమన్ విక్టర్ తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు అందజేస్తామన్నారు. పుస్తకాలు ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చేరాయని తెలిపారు. విద్యార్థులు కళాశాలల్లో చేరిన వెంటనే వారికి అందజేసేలా ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

కూడేరు, (సందేశం టైమ్స్): తమ కాలనీలకు పది రోజుల నుంచి తాగునీటి సరఫరా కావడం లేదని, నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని స్థానిక బోయవారివీధి, కమ్మవారివీధి, ఆంజినేయస్వామివీధి, ఎస్సీ కాలనీ .. తదితర ప్రాంతాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖాళీ బిందెలతో రాస్తారోకో చేపట్టారు. పది రోజులుగా సత్యసాయి, ఉరవకొండ ప్రాజెక్టులతో పాటు పంచాయతీ నీరు కూడా రావడం లేదని, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోనే వారే కరువయ్యారని వాపోయారు. దాదాపు గంట పాటు రోడ్డుపై వారు బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు వారికి నచ్చజెప్పారు. దీంతో మహిళలు ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు.

# జీజీహెచ్‌లో రెండో గేటు ప్రారంభం



కర్నూలు (సందేశం టైమ్స్) : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని రెండు ప్రధాన ద్వారం (ఇనగే టు)ను ఇనచార్జి సూపరింటెండెంట్ డి.శ్రీరాములు ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రెండు గేట్లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ రెండు గేట్ల వద్ద వాహనాలు, ఆటోలు నిలపకుండా సెక్యూరిటీ గార్డులు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. రోగుల బంధువు లు ఆసుపత్రిలో ఎక్కడపడితే వాహనాలు పార్కింగ్ పెట్టకుండా చర్యలు తీసుకోవా లని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. అనంత రం మధ్యాహ్నం 12 గంటల వరకు ఇనగేటు వద్ద సీఎస్ఆర్ఎంవో డాక్టర్ బి.వెంకటేశ్వర రావు వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

# 57 ఏళ్లుగా... ఎక్కడికెళ్లినా సైకిల్‌పైనే!

## సైకిల్‌పై వస్తున్న రెడ్డి బాబ్జీ



(సందేశం టైమ్స్) ఒకటి కాదు.. రెండు కాదు.. గత 57 ఏళ్లుగా సైకిల్ వినియోగిస్తూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు సాలూరుకు చెందిన 70 ఏళ్ల రెడ్డి బాబ్జీ. పట్టణంలోని డబ్బీవీధిలో నివాసం అంటున్న ఆయన ఈ వయసూలోనూ ఎంతో హుషారుగా సైకిల్ తొక్కుతారు. పది కిలోమీటర్లు లోపు ఎక్కడికైనా వెళ్లాలంటే సైకిల్‌నే వినియోగిస్తున్నారు. పదమూడో ఏటనే ఆఫ్ పెడల్ ద్వారా ఆయన సైకిల్ నేర్చుకున్నారు. ఆ తర్వాత కొన్నాళ్ల వరకు ఆయనకు అదే జీవనాధారంగా మారింది. సాలూరు నుంచి నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న కూర్మరాజుపేటలో ఉన్న పొలాలకు సైకిల్ పైనే వెళ్లేవారు. అప్పట్లో అద్దె ప్రాతిపదికన తీసుకుని వినియోగించేవారు. సుమారు 25 ఏళ్ల కిందట సొంతంగా సైకిల్‌ను కొనుగోలు చేసుకున్నారు. దానికే మరమ్మతులూ చేపడుతూ.. ఇప్పటికీ వినియోగిస్తున్నారు. అప్పట్లో నేరేళ్లవలస, తోణాం, దుగ్గేరు సంతలకెళ్లి చీపుర్లు, చింతపండు కొనుగోలు చేసి వాటిని సైకిల్‌పైనే తెచ్చేవారు. గజపతినగరం, చల్లవానిపేట, పాశలవలస తదితర గ్రామాలకు కూడా వెళ్లేవారు. సైకిల్ తొక్కడం వల్ల తన ఆరోగ్యం బాగుంటుందని బాబ్జీ తెలిపారు.

# నెల్లూరు జిల్లాలో విషాదం.. విద్యుదాఘాతానికి ఇద్దరి మృతి

నెల్లూరు:(సందేశం టైమ్స్): జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కరెంట్ షాక్‌తో ఇద్దరు డ్రైవర్లు మృతిచెందారు. ఈ ఘోర సంఘటన విడలూరు మండలం ముదివర్తి గ్రామంలో ఇవాళ( మంగళవారం) చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. రొయ్య పిల్లల లోడుతో రెండు కంటైనర్ లారీలు పాండిచ్చేరి గోల్డెన్ సీడ్ కంపెనీ నుంచి వచ్చాయి. పార్క్ చేస్తున్న సమయంలో లారీకి 11కేవీ కరెంట్ వైరు తగిలి డ్రైవర్ మృతిచెందాడు. అతని కాపాడే క్రమంలో మరో డ్రైవర్‌కి కూడా విద్యుత్ షాక్ కొట్టడంతో చనిపోయాడు. ఈ సంఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాండిచ్చేరి గోల్డెన్ సీడ్ కంపెనీకి చెందిన రెండు కంటైనర్ లారీలు రొయ్య పిల్లల లోడుతో ముదివర్తి గ్రామానికి చేరుకున్నాయి. లారీలు పార్క్ చేసే సమయంలో అనుకోకుండా 11 కేవీ విద్యుత్ లైన్ లారీపై భాగాన్ని తాకింది. ఈ ప్రమాదంలో మొదటి డ్రైవర్‌కు కరెంట్ షాక్ తగిలింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006